## క్లుప్తంగా

### ధార్మిక సదస్సు ఏర్పాట్ల పరిశీలన



ఆస్థాన మండపాన్ని పరిశీలిస్తున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి

**తిరుమల:** ఆస్థాన మండపంలో శనివారం నుంచి 5వ తేదీ వరకు టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధార్మిక సదస్సు ఏర్పాట్లను టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి శుక్రవారం పరిశీలించారు. మఠాధిపతులు, పీఠాధితులు కూర్చునేందుకు చేస్తున్న ఏర్పాట్లు, భద్రత తదితరాలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. సీవీఎస్వో నరసింహ కిషోర్, సీపీఆర్వో టి.రవి, ఈఈ జగన్మోహన్ రెడ్డి, వీజీవో నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీవారి సేవలో ప్రముఖులు

**తిరుమల:** శ్రీవారిని శుక్రవారం ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నూనెపల్లి హరినాథ్, రాష్ట్ర మంత్రి ఆర్కే రోజా, ఎమ్మెల్యే కొడాలి నాని దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు.

### తిరుమల డీఎస్పీ బాధ్యతల స్వీకరణ

**తిరుమల:** తిరుమల డీఎస్పీగా శ్రీనివాసాచారి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ టీటీడీ ఉన్నత అధికారులను సమన్వయం చేసుకుంటూ శ్రీవారి భక్తులకు ఇబ్బందులు లేకుండా చూస్తానన్నారు.

# కార్మికుల పక్షపాతి సీఎం జగన్

- పారిశుద్ధ్య కార్మికులకు అండగా ఉంటాం
- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న భూమన అభినయ్ రెడ్డి

**తిరుపతి తుడా:** సీఎం జగనన్నతోనే కార్మికులకు ఆరోగ్య, ఉద్యోగ భద్రత లభించిందని వైఎస్సార్ సీపీ తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం ఎమ్మార్ పల్లెలో పారిశుద్ధ్య కార్మికులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ తిరుపతికి స్వచ్ఛ కిరీటం రావడం వెనుక కార్మికుల కష్టం ఎంతో ఉందన్నారు. చంద్రబాబు 2004కు ముందు పారిశుద్ధ్య కార్మికులకు రూ.6 వేలు మాత్రమే జీతం ఇచ్చేవా రని తెలిపారు. దివంగత సీఎం వైఎస్సార్ రూ.12 వేలకు పెంచి బ్యాంకు ద్వారా జీతం ఇచ్చేలా చేశారని తెలిపారు. ఆ తర్వాత కార్మికులను ఆదుకున్నది జగనన్నేనని వివరించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 2019లో కార్మికులకు ఒకేసారి రూ.6 వేల జీతం పెంచారని గుర్తు చేశారు. తాము కూడా కార్మికులకు అండగా ఉంటామన్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు అందరూ కలిసి పనిచేయాలని కోరారు. కార్పొరేటర్ ఆరణి సంధ్య, ఎస్కే, శేఖర్ రెడ్డి, అనిల్, పైడి చంద్ర, మాకం చంద్ర, సోమశేఖర్ రెడ్డి, పడమటి కుమార్ పాల్గొన్నారు.

**'ద్విచక్ర మెకానిక్‌లకు అండగా ఉంటా'**

**తిరుపతి మంగళం :** తిరుపతి నగరంలోని ద్విచక్ర వాహన మెకానిక్‌లకు తాము అండగా ఉంటామని డిప్యూటీ మేయర్, వైఎస్సార్ సీపీ తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. తిరుపతి గాంధీభవన్‌లో శుక్రవారం తిరుపతి జిల్లా ద్విచక్ర వాహన మెకానిక్‌ల అసోసియేషన్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఇందులో భూమన అభినయ్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తిరుపతి అభివృద్ధిలో మెకానిక్‌లు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తిరుపతిని పరిశుభ్రమైన నగరంతో పాటు క్రైం ఫ్రీ సిటీగా మారుస్తానని హామీ ఇచ్చారు. తాను అందరిలా ఎన్నికల సమయంలో వచ్చి ఓట్లు అడగడం లేదని, తిరుపతిని ఎంతో అభివృద్ధి చేశాకే ప్రజల వద్దకు వచ్చి ఓట్లు వేయమని అడుగుతున్నానన్నారు. వచ్చే ఎన్నికల్లో అన్ని వర్గాల వారు తనను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

## చేనేత, హస్తకళలను ఆదరించండి



స్టాల్స్‌ను తిలకిస్తున్న డాక్టర్ మేయర్ శిరీష

**తిరుపతి కల్చరల్:** భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు దర్పణం పట్టే చేనేత వస్త్రాలు, హస్తకళా వస్తువులను కొనుగోలు చేసి కార్మికులను ప్రోత్సహించాలని మేయర్ శిరీష పిలుపునిచ్చారు. త్యాగరాజ మండపంలో భావనా రుషి చేనేత హస్తకళ కార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళా ప్రదర్శనను ఆమె శుక్రవారం ప్రారంభించారు. నిర్వాహకులు సింహాద్రి, సురేష్ మాట్లాడుతూ ఈ ప్రదర్శన ఈనెల 25వ తేదీ వరకు ప్రతి రోజూ ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకు ఉంటుందని తెలిపారు.

## టాస్క్‌ఫోర్స్ డీఎస్పీ మురళీధర్‌కు ఘన వీడ్కోలు

**తిరుపతి మంగళం :** టాస్క్‌ఫోర్స్ డీఎస్పీ మురళీధర్ ప్రొద్దుటూరు డీఎస్పీగా బదిలీ అయ్యారు. ఆయనకు శుక్రవారం తిరుపతి కపిలతీర్థం సమీపంలోని టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. టాస్క్‌ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ డీఎస్పీ మురళీధర్ టాస్క్‌ఫోర్స్‌లో పలు సంస్కరణలు తీసుకొచ్చి ఎర్రచందనం పరిరక్షణకు కృషి చేశారని తెలిపారు. డీఎస్పీ చెంచుబాబు, ఆర్ఐలు సురేష్‌కుమార్‌రెడ్డి, కృపానంద, చిరంజీవులు, సీఐలు శ్రీనివాస్, సురేష్‌కుమార్, ఏసీఎఫ్ శ్రీనివాసరావు, అడ్మిన్ ఆఫీసర్ రవిశంకర్ పాల్గొన్నారు.

## పేదలకు న్యాయం అందించడమే ధ్యేయం

**తిరుపతి లీగల్:** పేదలకు సత్వరం న్యాయం అందించడమే తన ధ్యేయమని జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన పల్లెసాగు ప్రశాంత్ తెలిపారు. ఆయనను శుక్రవారం తిరుపతికి చెందిన న్యాయవాదులు స్థానిక కోర్టు ఆవరణలోని గ్రంథాలయం హాల్‌లో ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ యువ న్యాయవాదులు పట్టుదలతో చదవాలని సూచించారు. అనంతరం ప్రశాంత్ తండ్రి, ఉమ్మడి చిత్తూరు జిల్లా డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్, ఏపీపీ శ్రీనాథ్‌ను సన్మానించారు. న్యాయవాదులు నెల్లూరు యోగానంద్, రమణమయ్య, మురళి, వెంకటయ్య, వెంకటరత్నం, గాజుల కృష్ణయ్య పాల్గొన్నారు.

## సత్యవేడు సమన్వయకర్త రాజేష్‌కు దళిత నేతల సత్కారం



రాజేష్‌ను సత్కరిస్తున్న దళిత, బీసీ నేతలు

**తిరుపతి కల్చరల్:** సత్యవేడు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త నూకతోటి రాజేష్‌ను శుక్రవారం ఆ పార్టీ ఎస్సీ విభాగం నేతలు ఘనంగా సత్కరించి అభినందించారు. వైఎస్సార్ సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లారపు మధు మాట్లాడుతూ సీఎం వైఎస్.జగన్ బడుగు, బలహీనవర్గాల రాజకీయ ఎదుగుదలకు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఇందుకు సత్యవేడు సమన్వయకర్తగా రాజేష్‌ను నియమించడమే నిదర్శనమన్నారు. రానున్న ఎన్నికల్లో బడుగు, బలహీనవర్గాల వారిని చైతన్య పరిచి రాజేష్‌కు అండగా నిలుస్తామన్నారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు గౌడ్, డీపీఎంసీ సభ్యుడు మునీంద్ర నాయక్, బీసీ సెల్ కార్యదర్శి నాగేంద్ర పాల్గొన్నారు.

## ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించండి

**తిరుపతి తుడా:** తిరుపతి నియోజకవర్గ ఓటరు జాబితా మరొకసారి క్షుణ్ణంగా పరిశీలించి లోటుపాట్లు లేకుండా చూడాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ ఆదేశించారు. ఆమె శుక్రవారం ఎన్నికల అధికారులు, సిబ్బందితో సమావేశమయ్యారు. డిప్యూటీ కమిషనర్ అమరయ్య, అర్బన్ తహసీల్దార్ వెంకటరమణ, ఎస్ఈ మోహన్, రెవెన్యూ ఆఫీసర్ సీత మాధవ్ పాల్గొన్నారు.

### సన్మానం



ప్రకాశం జిల్లా ఎస్పీగా బదిలీ అయిన పరమేశ్వర్‌రెడ్డిని శుక్రవారం టీటీడీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చీర్ల కిరణ్ సన్మానించారు. అసోసియేషన్ డైరీని అందజేశారు. - తిరుపతి (అలిపిరి)

### అభినందనలు



తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్‌ను శుక్రవారం ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం అభినందించారు. - తిరుపతి తుడా

## క్లుప్తంగా

### మామిడి తోటల పరిశీలన

చంద్రగిరి: సస్యరక్షణతో మామిడిలో అధిక దిగుబడి సాధించవచ్చని జిల్లా ఉద్యాన అధికారి దశరథరామిరెడ్డి, చీనీ, నిమ్మ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త నాగరాజు తెలిపారు. వారు శుక్రవారం గంగుడుపల్లిలో మామిడి తోటలను పరిశీలించారు. చంద్రగిరి మండల ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ పాల్గొన్నారు.

### ఎంపీడీవోకు సన్మానం

చంద్రగిరి: నెల్లూరుకు బదిలీ అయిన ఎంపీడీవో బాలాజీ నాయక్‌ను శుక్రవారం ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి, సిబ్బంది ఘనంగా సన్మానించారు. నూతన ఎంపీడీవో బాధ్యతలు చేపట్టే వరకు ఈవోపీఆర్డీ శశిరేఖ ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా కొనసాగనున్నారు. ఏవో రవిచంద్ర పాల్గొన్నారు.

### సంతలో ప్రకృతి వ్యవసాయ కూరగాయల విక్రయం

రామచంద్రాపురం: మండలంలోని నెత్తకుప్పంలో ప్రతి శుక్రవారం జరిగే వారపు సంతలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయల విక్రయానికి ప్రత్యేక స్టాళ్లను తిరుపతి జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ షణ్ముగం ప్రారంభించారు. రైతులు పండించే కూరగాయలు, ఇతర విత్తన పంటలను వారపు సంతల్లో, మండల కేంద్రాల్లో, కలెక్టర్ కార్యాలయంలో విక్రయించడానికి స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అడిషనల్ డీపీఎం పట్టాభిరెడ్డి, మధు, విమల, రాగమ్మ, సుజాత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

### కష్టపడి పనిచేస్తేనే గుర్తింపు

పాకాల: కష్టపడి పనిచేస్తే గుర్తింపు దానంతట అదే వస్తుందని జెడ్పీటీసీ నంగా పద్మజారెడ్డి తెలిపారు. స్థానిక ఎమ్మార్సీలో ఉత్తమ ఎంఈవోగా ప్రశంసా పత్రం అందుకున్న బాబ్జీని శుక్రవారం ఎంఈవో-2 లింగయ్య అధ్యక్షతన సన్మానించారు.

# వేదాంతపురంలో జగన్నినాదం



ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

• రెండోరోజూ చెవిరెడ్డి లక్ష్మి పాదయాత్ర

తిరుపతి రూరల్: మండలంలోని వేదాంతపురం జైజగన్ నినాదంతో మారుమోగింది. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి శుక్ర వారం గడప గడపకూ ఆత్మీయ పలకరింపు కార్యక్రమం చేపట్టారు. ఆమెకు సర్పంచ్ సి.జనార్ధన్‌యాదవ్, ఎంపీటీసీ కృష్ణవేణి, వైఎస్సార్‌సీపీ పంచాయతీ అధ్యక్షుడు చిరంజీవిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఆమె గడప గడపకూ వెళ్లి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి వివరించారు. తండ్రికి తగ్గ తనయుడిగా జనం ముందుకు వచ్చిన తన బిడ్డ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు. పలువురు వృద్ధులు, మహిళలు మాట్లాడుతూ కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన చేసిన మేలును తాము మరిచిపోలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో మోహిత్‌రెడ్డికి ఓటు వేసి రుణం తీర్చుకుంటామన్నారు. మాజీ సర్పంచ్ చిరంజీవిరెడ్డి, చంద్రముదిరాజ్, గంగిరెడ్డి పాల్గొన్నారు.

# గడప గడపలోనూ అపూర్వ స్వాగతం



గ్రామస్తులకు సంక్షేమ పథకాల కరపత్రం అందజేస్తున్న నల్లందుల సుధాకర్‌రెడ్డి, ధ్యానేష్

రామచంద్రాపురం: వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి నల్లందుల సుధాకర్‌రెడ్డి, ధ్యానేష్‌కు ప్రతి గడపలోనూ అపూర్వ స్వాగతం లభించింది. ఆయన శుక్రవారం సొరకాయలపాలెం పంచాయతీ చల్లావారిపల్లి, పూజావారిపల్లి, కమ్మపల్లి పంచాయతీ లింగమనాయుడు కండ్రిగ, కమ్మపల్లి ఎస్టీకాలనీల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఢిల్లీరాణి, వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, నాయకులు భాస్కర్ యాదవ్, మహేంద్రరెడ్డి, లక్ష్మీపతి రెడ్డి, మురళి, ముక్కోటి, ప్రతాప్ పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధికి పట్టం కట్టండి



భాకరాపేట పల్లెబాటలో ఎంపీపీ యుగంధర్‌రెడ్డి, చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి

భాకరాపేట: సంక్షేమం, అభివృద్ధి కార్యాక్రమాలకు పట్టం కట్టాలని ఎంపీపీ యుగంధర్ రెడ్డి, చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. వారు శుక్రవారం స్థానిక సర్పంచ్ సాకిరి భూపాల్ ఆధ్వర్యంలో భాకరాపేట పంచాయతీలో పల్లె బాట కార్యక్రమం చేపట్టారు. గడప గడపకూ పంచాయతీలో చేసిన అభివృద్ధి చేసిన పనులు, జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఎంపీపీ యుగంధర్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొండారెడ్డి, జెడ్పీటీసీ స్వరూప, డివిజన్ అధ్యక్షుడు గురుశంకర్, నాయకులు షాబాద్‌అలీఖాన్, మధు, ఉమా, నాగప్ప, రమణ, పురుషోత్తం, క్రాంతి, రాజశేఖర్, దాము, దాసరి సుబ్రమణ్యం, అర్జున్‌కుమార్, లోకేష్, హరి, సావిత్రి, కళావతి, దేవప్రసాద్, భాస్కర్‌రెడ్డి, రఘునాథరెడ్డి పాల్గొన్నారు.



# ప్రతి ఇంటా వెల్లువెత్తిన అభిమానం



వృద్ధులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

చంద్రగిరి: ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి ప్రజలు గడప గడపలోనూ ఘన స్వాగతం పలికారు. ఆయన శుక్రవారం చిన్న రామాపురం పంచాయతీ, భీమవరం హరిజనవాడ, చిన్న రామాపురం, కందులవారిపల్లి పంచాయతీ పాత పాటివారిపల్లి, బి.కొంగరవారిపల్లిలో సర్పంచ్ రాగిణి సాగర్ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. జగనన్న అందించిన సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎంపీటీసీ రాజయ్య, డివిజన్ అధ్యక్షుడు బోస్ చంద్రారెడ్డి, నాయకులు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వినోద్, రాజీవ్‌కుమార్, రాజశేఖర్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, శ్రీకాంత్, కృష్ణయ్య, సురేష్, కృష్ణమూర్తి నాయుడు పాల్గొన్నారు.

### కలెక్షన్ సెంటర్ తనిఖీ

పాకాల: దామలచెరువు పంచాయతీ కుక్కలపల్లికి చెందిన రైతు నారాయణ స్వామి పొలంలో సహకార సంఘం నిర్మించిన కలెక్షన్ సెంటర్‌ను శుక్రవారం జిల్లా ఉద్యాన అధికారి దశరథరామిరెడ్డి తనిఖీచేశారు. ఆయన మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు, గత ఏడాది డిసెంబర్ లో కురిసిన వర్షాల వల్ల ఈ ఏడాది మామిడిలో పూత ఆలస్యమైందన్నారు. చంద్రగిరి మండల ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ, గ్రామ ఉద్యాన సహాయకురాలు దేవకి పాల్గొన్నారు.

### గంగుడుపల్లిలో ఉద్యానవన ఎగ్జిబిషన్

చంద్రగిరి: మండలంలోని గంగుడుపల్లిలో శుక్రవారం శుక్రవారం అనంతరాజుపేట డాక్టర్ వైఎస్సార్ ఉద్యానవన యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఉద్యాన వన ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. అసోసియేట్ డీన్ గోపాల్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథరామిరెడ్డి, శాస్త్రవేత్తలు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.